క్లుప్తంగా

ముగిసిన మంచినీటి సహాయకులకు శిక్షణ



మానవపాడు: మండల కేంద్రంలో నాలుగో రోజు మంచినీటి సహాయకులకు ఈఈ శ్రీధర్ రెడ్డి, ఏపీడీఓ భాస్కర్, ఏఈ రాఘవేంద్ర ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సత్కారం



అయిజ: మండలంలోని సింధనూరులో నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా జోగుళాంబ ఆలయ కమిటీ ధర్మకర్త సురేంద్ర స్వామి, ఆయన సతీమణి మాజీ సర్పంచ్ శివగీత గురువారం వారిని సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులు శఫీ, విజయ్, నరేంద్ర, వెంకట్రాములుకు శాలువాలు కప్పి సన్మానించారు.

మోకాళ్లపై నడిచి మొక్కు తీర్చుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి



జోగుళాంబ శక్తిపీఠం: సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మోకాళ్లపై నడుచుకుంటూ వెళ్లి అలంపూర్ జోగుళాంబ అమ్మవారిని దర్శించుకొని మొక్కుతీర్చుకున్నాడు. హైద్రాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న ఇల్లూరి పునీత్ కుమార్ గురువారం తెల్లవారు జ్ఞామున అలంపూర్ పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాలనీ నుండి తెల్లవారుజామున 4 గంటలకు మోకాళ్లతో నడుస్తూ జోగుళాంబ ఆలయానికి చేరుకున్నారు. మోకాళ్ల పై నడుచుకుంటు వచ్చి మొక్కు చెల్లించడం ఇదే మొదటిసారి అని ఆలయ ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ తెలిపారు. మొక్కు తీర్చిన అనంతరం సదరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని వారు అభినందించారు.

ఐరన్ షాప్‌లో చోరీ



అయిజ: మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో బాలాజీ ఐరన్ షాప్‌లో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. షాప్‌లోని హార్డ్ డిస్క్, సీసీ కెమెరాలు, కొంత నగదును దొంగలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ భాస్కర్ తెలిపారు.

ధరూరులో..



ధరూరు: మండల కేంద్రానికి చెందిన ఎల్కూరు రాములుకు చెందిన బుల్లెట్ బైక్ చోరీకి గురైంది. ఇంటి ముందు ఆపి ఉంచిన బుల్లెట్ బండిని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం ఇంటి ముందు బైక్ కనపడకపోవడంతో చుట్టు పక్కల వెతికినా ప్రయోజనం లేకపోయింది. తన బైక్ కనిపిస్తే సెల్ 95536 37274, 94903 38311కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని బాధితుడు కోరారు. ఇదిలా ఉండగా.. మండలంలో వరుస దొంగతనాలు స్థానికులను బెంబేలెత్తిస్తున్నాయి. బుధవారం జాంపల్లి శివారులోని నెట్టెంపాడు ప్రధాన కాల్వ వెంట ఉన్న 50 మంది రైతులకు సంబంధించిన మోటార్ల కేబుల్ వైరును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఇదే మోటార్ల వద్ద గత రెండు నెలల క్రితం కేబుల్ వైరును దొంగిలించారు. ఈ వరుస దొంగతనాలను బట్టి చేస్తే మండలంలో పోలీసుల నిఘా కొరవడినట్లుగా కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.



బీచుపల్లిలో..



ఎర్రవల్లిలో..



మల్దకల్‌లో..



ధరూర్‌లో..

దుర్గాదేవిగా అమ్మవారి దర్శనం



అయిజలో కాళికాదేవి ఆలయంలో..

దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వివిధ మండపాలు, ఆలయాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారిని గురువారం దుర్గాదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన పూజలు, హోమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పండితుల మంత్రోచ్ఛరణల మధ్య చండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

– సాక్షి, నెట్‌వర్క్



కంచుపాడులో..



చెన్నిపాడులో..



శాంతినగర్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

వాల్మీకి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

గట్టు: రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు అన్నారు. గురువారం మండలంలోని గంగిమాన్‌దొడ్డిలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి ఆలయాన్ని పరిశీలించి తనవంతు సహాయంగా ఆలయానికి రూ.50 వేలు నగదును వాల్మీకి కుల పెద్దలు, కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు బాసు హనుమంతునాయుడికి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జయసింహారెడ్డి, నాయకులు నూర్‌పాషా, వెంకటేష్, రాము, రాజు నాయుడు, భాస్కర్, తిమ్మప్పగౌడు, నల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.



నలుగురు యువకులకు రిమాండ్

గద్వాల క్రైం: అకారణంగా యువకుడిపై దాడి చేసిన ఘటనలో నలుగురు యువకులను రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల పట్టణానికి చెందిన గౌతమ్ అనే యువకుడిని చింతలపేటకు చెందిన భాస్కర్, నవీన్, కళ్యాణ్, నర్సింహ నాలుగు రోజుల క్రితం పట్టణ శివారులో దాడి చేసి గాయపర్చారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గురువారం నలుగురు యువకులను ఉదయం అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరం అంగీకరించారన్నారు. ఈ మేరకు నిందితులను గద్వాల కోర్టులో హాజరుపర్చగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేర్ల హైమ పూజిత 14 రోజుల పాటు రిమాండ్ విధించారని తెలిపారు. వారిని మహబూబ్‌నగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

పాలకమండలి సభ్యుడికి సన్మానం

కొత్తకోట రూరల్: కురుమూర్తి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా ఎన్నికైన కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన బాదం వెంకటేశ్వర్లను ఆత్మకూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులను గుర్తించడం సంతోషకరమని ఆ సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోమ శ్రీనివాసులు, ఓరుగంటి ప్రవీణ్‌కుమార్, కట్టా చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, బాలీశ్వర్, నరేష్ తదితరులు ఉన్నారు.



సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఆత్మకూర్: పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘంలో ఆత్మకూర్‌కు చెందిన వగ్గు విజయప్రకాష్, కొండ సత్యనారాయణ, శ్రీరాములు, సద్దల శ్రీనివాసులును రాష్ట్రశాఖ అసోసియేట్ అధ్యక్షుడిగా నియమిస్తూ.. పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అందజేసినట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్, విజయ్ తెలిపారు. ఆత్మకూర్ నుంచి ఒకేసారి రాష్ట్ర శాఖలో నలుగురికి చోటు కల్పించడం హర్షణీయమన్నారు.

విద్యా వ్యాప్తికి కృషి

వీపనగండ్ల: బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన తోలు రామును నియమించారు. హైదరాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో రామును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బీఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి, రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకముంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యావ్యాప్తి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

సంక్షేమ పథకాలతో లబ్ధిపొందాలి

● ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్: అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఉండవెల్లి, మానవపాడు, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలకు చెందిన 178 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు గజేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, వెంకట్రాముడు, రవి ఉన్నారు.



అలంపూర్ చౌరస్తాలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

వాలీబాల్ పోటీలు ప్రారంభం

అయిజ: మండలంలోని చిన్న తాండ్రపాడులో దసరా పండుగ సందర్భంగా గురువారం వాలీబాల్ పోటీలు సోషల్ వర్కర్ సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. గ్రామంలోని ఆదిలక్ష్మీ దేవమ్మ క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నరేంద్ర, పరుశరాముడు, రామాంజి, శ్రీను, భీముడు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడా పోటీల్లో తలపడుతున్న యువకులు

ఆడపిల్ల పుట్టిందని వేధింపులు

కేటీదొడ్డి: ఆడపిల్ల పుడితే లక్ష్మీదేవి పుట్టిందంటారు. కానీ ఆమెకు ఆడపిల్ల పుట్టడమే శాపమైంది. మెట్టినింట్లో భర్త, మామల వేధింపులు ఎక్కువ కావడంతో బాధితురాలు న్యాయం చేయాలంటూ కేటీదొడ్డి పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. మల్లాపురంతండాకు చెందిన అరుణకు కేతావత్ చంద్రనాయక్‌తో ఏడాది క్రితం ప్రేమ వివాహం జరిగింది. వారికి రెండు నెలల క్రితం అమ్మాయి పుట్టింది. పెళ్లి అయినప్పుడు నుంచి అరుణ భర్త, మామ ఇద్దరు కూడా వేధింపులకు గురి చేసే వారని బాధితురాలు వాపోయింది. ఈ క్రమంలో అరుణ ఆడపిల్లకు జన్మనిచ్చిందని ఎగతాళి చేస్తూ ప్రతి రోజు మానసికంగా వేధించడం కొనసాగిస్తున్నారు. ఈ నెల 6న బాధితురాలిని భర్త, మామ కలిసి కట్టెతో కొట్టగా శరీరంపై గాయాలయ్యాయి. భరించలేని ఆమె గురువారం కేటీదొడ్డి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



పామిరెడ్డిపల్లిలో పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ యుగంధర్‌రెడ్డి

కొత్తకోట రూరల్: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పెద్దమందడి ఎస్ఐ యుగంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పామిరెడ్డిపల్లిలో గురువారం నిర్వహించిన పీపీఎల్ 5 కు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ ఆటల్లో గెలుపుఓటములు సహజమని, వాటిని క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలని కోరారు. విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు ఎమ్మెల్యే మేఘారెడ్డి, ద్వితీయ బహుమతి రూ.7,500 ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తనయుడు ఆదిత్యారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, యాదగిరిగౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి రఘుగౌడ్ పాల్గొన్నారు.

పాన్‌గల్: క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని, యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కాంగ్రెస్ మండల నాయకుడు రాముయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పాన్‌గల్ ప్రీమియం లిగ్(పీపీఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విజేతలకు తాళ్ల సింగోటం వారి కుమార్తె శిరీష జ్ఞాపకార్థం మొదటి బహుమతి రూ.8 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. **వనపర్తి రూరల్:** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం కలిగిస్తాయని బీఆర్ఎస్ పెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములుయాదవ్ అన్నారు. గురువారం పెబ్బేరు మండలంలోని బునాదిపురంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

దాడి కేసులో ఏడుగురికి జైలు శిక్ష

గద్వాల క్రైం: అకారణంగా దాడి చేసి వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన కేసుల్లో ఏడుగురికి జైలు శిక్షతో పాటు రూ. 500 జరిమానా విధిస్తూ గద్వాల కోర్టు అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఉదయ్‌నాయక్ తీర్పు వెలువరించినట్లు కోర్టు ఏపీపీ రెచల్ సంజాన జాషువ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటకకు చెందిన కుర్వ జంగిలమ్మకు కేటీదొడ్డి మండలం గువ్వదిన్నెలో రెండు ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. పొలం గెట్టు రాళ్లు తొలగించి ఉండడంతో వారి పక్క పొలానికి చెందిన వారిని వాకబు చేసింది. ఈ క్రమంలో అనంతమ్మ, గోవిందమ్మ, నర్సింహులు, మల్లయ్య, జనార్దన్, విజయ్‌కుమార్, వీరేష్ అకారణంగా ఆమెపై దాడి చేశారు. దాడి జరుగుతున్న సమయంలో బాధితురాలి కుమారులు వీరప్ప, జంగిలప్ప, చిన్న వీరప్ప అడ్డగించేందుకు ప్రయత్నం చేయగా.. వారిని సైతం రాళ్లు, కట్టెలతో గాయపరిచారని 2018లో కేటీదొడ్డి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోర్టులో సాక్షుల వాగ్మూలం అనంతరం జడ్జి ఏడుగురికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

మహాసభలను జయప్రదం చేయాలి



విరాళాలు అందజేస్తున్న పార్టీ అభిమానులు

పాన్‌గల్: వీపనగండ్ల మండల కేంద్రంలో వచ్చే నెల 9, 10వ తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రేమద్దులలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మహాసభలకు ప్రతి కుటుంబం నుంచి తోచిన విధంగా విరాళాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, భగత్, ఎండీ ఖాజా, మల్లేష్, బుడ్డయ్య, లక్ష్మయ్య, నిరంజన్ ఉన్నారు.

సాయుధ పోరాట యోధుడు సుద్దాల హన్మంతు



నివాళులర్పిస్తున్న నాయకులు

వనపర్తిటౌన్: సాయిధ పోరాట వీరుడు సుద్దాల హనుమంతు అని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర కన్వీనర్ రాజారాంప్రకాశ్ అన్నారు. సుద్దాల హనుమంతు 42వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలంతో జనజీవనాన్ని ప్రభావితం చేస్తూ, మరో పక్క సాయుధ మార్గంలో ఉద్యమానికి ఊపిరి పోశారని కొనియాడారు. పాటను తూటాగా మలిచి నిజాం నిరంకుశత్వాన్ని నిలదీశాడన్నారు. కార్యక్రమంలో కవిపండితుడు గిరిరాజాచారి, గంధం నాగరాజు, మండ్ల దేవన్న, బాలేమియా, యోసేపు, గద్వాల కృష్ణ, కురుమూర్తి, వెంకటస్వామి, నరసింహ, యాదగిరిచారి, రమేష్ చారి, రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ



మానవపాడులో..



మల్దకల్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు



అయిజలో..

అయిజ: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గురువారం బతుకమ్మ సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలోని దుర్గానగర్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మద హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి చాటిచెప్పిన పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ఆడపిల్లను బతుకమని కోరుకునే బతుకమ్మ పండుగను రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు రాధమ్మ, సుష్మ, రాజేశ్వరి, మాధవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మానవపాడు: తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం, బతుకమ్మ పూలనే దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి మన సొంతమని ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

రతన్ టాటాకు నివాళి

అయిజ: వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతిచెందంతో మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో గోపాల కృష్ణ, వెంకటేష్, ప్రదీప్ కుమార్, భగత్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.



అయిజలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు